నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

మంగళవారం 7 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 7, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




పొదుపు సంఘాల మహిళలతో మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద ప్రధాన జీవనాధారం వరి సాగు. ఇక్కడి పల్లెలు పచ్చగా ఉంటేనే రైతు కుటుంబాలతోపాటు సమీప పట్టణాల్లో వ్యాపారాలు కూడా బాగుంటాయి. కానీ, అందుకు కాలం కలిసి రావాలి. ఎగువన కృష్ణమ్మ పొంగిపొర్లాలి. కాల్వల్లో పరవళ్లు తొక్కుతూ దిగువ వరకూ నీళ్లు రావాలి. క్లిష్ట పరిస్థితుల్లో అయినా అవకాశం మేరకు ఆయకట్టుకు నీళ్లివ్వాలనే ఆలోచన ఉన్న పాలకులు కావాలి.

ఈ వానకాలం అలాంటి ఇబ్బందికర పరిస్థితే ఎదురైంది. కృష్ణా నదికి వరద లేదు. నాగార్జునసాగర్ నిండలేదు. సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలను చూసి రైతాంగం బోరుబావుల మీద ఆధారపడి వరి సాగుకు పూనుకుంది. బీఆర్ఎస్ సర్కారు ఇస్తున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో నాట్లు, పంట కాలం పూర్తి చేసింది. తీరా, పంట పొట్ట దశకు వచ్చే సరికి తడులకు నీటి కొరత ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయకట్టు ఎమ్మెల్యేలు సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో నీటి విడుదలకు ఆదేశాలిచ్చారు.

# పంట పండింది

## ట్రాక్టర్ బోరెం వడ్లకు రూ.లక్షా 70వేలకుపైనే..



నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతమైన మిర్యాలగూడ మండలం శెట్టిపాలెంలో వడ్లు కోస్తున్న మిషన్

నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ 510 అడుగులు కాగా, 525.40 అడుగుల్లోనే నీరున్నా.. రైతాంగం మేలు కోరి సీఎం కేసీఆర్ ఎడమ కాల్వకు నీళ్లిచ్చి పంటకు ప్రాణం పోశారు. దాంతో ఇప్పుడు రైతు చేతికి మంచి పంట వస్తున్నది. ఈసారి చీడపీడలు లేకపోవడం, సన్న వడ్లు అవడంతో మద్దతుకు మించి ధర లభిస్తున్నది. క్వింటాకు రూ.2,800 వరకు ధర పడుతుండడంతో రైతాంగం సంతోషంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎడమ కాల్వను ఎండబెట్టి డెల్టాకు నీటిని తరలించుకుపోయిన సమైక్య పాలకుల తీరును, స్వరాష్ట్రంలో తెలంగాణ ఆత్మగల్ల బీఆర్ఎస్ సర్కారు చొరవను గుర్తుచేసుకుంటూ సీఎం కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు చెప్తున్నారు. – మిర్యాలగూడ, నవంబర్ 6

- కాలం కలిసిరాకున్నా సర్కారు చొరవతో గట్టెక్కిన రైతాంగం
- డెడ్ స్టోరేజీకి దగ్గరలో ఉన్నా ఎడమ కాల్వకు నీళ్లు
- ఆయకట్టు ఎమ్మెల్యేల చొరవతో విడుదల
- పొట్ట దశలో వరి పైరుకు ప్రాణం
- పెరిగిన పంట దిగుబడి.. క్వింటాకు రూ.2,800 ధర
- సాగుకు ఊతమిచ్చిన 24గంటల ఉచిత విద్యుత్
- ఉమ్మడి రాష్ట్రంలో ఎడమ కాల్వను ఎండబెట్టి డెల్టాకు నీళ్లు
- సీఎం కేసీఆర్‌కు అన్నదాతల కృతజ్ఞతలు

4లో..

# ఆశీర్వదించండి.. సేవకుడిగా పని చేస్తా

## యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాబోయే పాలన

'రెండు పర్యాయాలు సూర్యాపేట ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. కారు గుర్తుకు వేసిన ఓటు ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెట్టింది. మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి.. మీ సేవకుడిగా పనిచేస్తా' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సమావేశం, సూర్యాపేట కార్పెంటర్స్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాబోయే పాలన ఉండబోతుందని, సూర్యాపేటలో పారిశ్రామిక హబ్ నెలకొల్పుతామని తెలిపారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఆ పార్టీ గెలుపొందడం అంటే తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడడమే అని సూచించారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 6

- భవిష్యత్ లక్ష్యం సూర్యాపేటలో పారిశ్రామిక హబ్
- ఐటీ పరిశ్రమను మూడు వేలకు విస్తరిస్తాం..
- కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు
- గత మ్యానిఫెస్టోను వంద శాతం అమలు చేశాం
- బీఆర్ఎస్ సర్కారులోనే మహిళా సంఘాల అభివృద్ధి
- పని చేసే ప్రభుత్వానికి అండగా నిలబడాలి
- పలు సంఘాల సమావేశాల్లో మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

3లో..

# మూడోరోజు 10 నామినేషన్లు

సూర్యాపేటకు 3, కోదాడకు 5, హుజూర్‌నగర్‌కు 1, తుంగతుర్తికి 1 దాఖలు

ఇప్పటి వరకు వచ్చినవి మొత్తం 17

3లో..

## పొలిటికల్ టూరిస్టులకు అవకాశం ఇస్తే 20 ఏండ్లు వెనక్కే..



అనంతగిరిలో ఎన్నికల ప్రచారంలో మహిళలు, చిన్నారులతో సెల్ఫీ దిగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి
- అనంతగిరిని మండలంగా చేసి పాలన చేరువ చేశాం..
- బీసీ నేత ఎదుగుదలపై కక్షగట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చందర్‌రావు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

7లో..

## కరువును పారదోలిన కాళేశ్వర గంగ



నాగారం మండలం పసునూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

- సిరుల పంటలతో సస్యశ్యామలమైన తుంగుతుర్తి
- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి.. మరోసారి ఆశీర్వదించండి
- ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

6లో..